తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
14 అక్టోబర్ 2025
పేజీలు : 10
Follow :

● డిసిసి అధ్యక్ష పీఠం

# దక్కేదెవరికో?

## అధికసంఖ్యలో ఆశావహులు దరఖాస్తులు - కూచుకుల్ల రాజేష్ రెడ్డి కే అధిష్టానం మొగ్గు

మహబూబ్‌నగర్‌లోనూ..




మెయిన్‌లో..

- డజన్ మందికిపైగా ఆశావాహులు
- హైదరాబాద్‌లో ముమ్మరంగా ప్రయత్నాలు
- సీటు ఇప్పటికే కన్ఫర్మ్ అంటూ ప్రచారం
- గతంలో ఎలాంటి పదవులు
- లేనివారు సైతం పోటీ

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 13(జనంసాక్షి):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి డిసిసి అధ్యక్షులను నియామకంలో దృష్టి సారించింది.దీంతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఆశావహులు అధిక సంఖ్యలో పోటీ పడుతున్నారు.ఒక వైపు అధ్యక్ష పీఠం తమకే దక్కాలని ఆశావాహులు ఒకవైపు ప్రయత్నం చేస్తుంటే మరోవైపు సమర్థులనే ఎంపిక చేసి పార్టీ బలోపేతం కోసం అధిష్టానం పావులు కదుపుతోంది.పార్టీకి సేవ చేసిన వారిని,తగిన అనుభవం ఉన్నవారినే పరిగణనలోకి తీసుకోవాలని నేతలు భావిస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్ష పీఠం ఎవరిని వరిస్తుందోనని ఆ పార్టీలో ప్రస్తుతం

..మిగతా 2లో




ప్రజల సమస్యల పరిష్కారానికి

# కృషి చేయండి

- ప్రజావాణికి 38 దరఖాస్తులు
- జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య

2



## జాతీయ రహదారిపై దోపిడీ

- టేక్మాల్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్‌లపై దాడి
- అల్లాయిపేట వద్ద జాతీయ రహదారిపై ఘటన
- జోగిపేట పోలీసులకు ఫిర్యాదు.. కేసు నమోదు
- నిందితులు అందోల్ గ్రామానికి చెందిన కటికే జాఫర్, షాహిద్‌జి
- పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు

2

వరి ధాన్యం కొనుగోళ్లకు

# సంసిద్ధం చేయండి

అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ భీమ్య నాయక్

9



ముగిసిన ఇర్ఫాని దర్గా 23వ ఉర్సు ఉత్సవాలు

**వనపర్తి బ్యూరో, అక్టోబర్ 13 (జనం సాక్షి)** జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ భీమ్య నాయక్ ఆదేశించారు. సోమవారం ఖరీఫ్ 2025-26 సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సంసిద్ధత పై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అన్ని జిల్లాల అదనపు కలెక్టర్ల తో వీసీ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు.వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని ఎన్ ఐ సీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి

..మిగతా 2లో



## సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

సంగారెడ్డి, అక్టోబర్ 13( జనం సాక్షి) : జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 38 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి లకు విన్న విస్తూ అర్జీలు సమర్పించారు. ప్రతి అర్జీ పై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు . అలాగే ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి సారించాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు



### జిల్లా ఎస్పీ డి. జానకి

మగబూబ్ నగర్ బ్యూరో 13(జనం సాక్షి ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న నిర్వహించే పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం" సందర్భంగా, దేశం కోసం ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ, తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు నిర్వహించబడుతుందని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి తెలిపారు. ఈ పోటీల్లో 6వ తరగతి నుండి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చని అన్నారు. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో పోటీలు నిర్వహించబడతాయని, విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28వ తేదీ లోపు సమర్పించాలన్నారు. ఉత్తమంగా ఎంపికైన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. జిల్లా స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడతాయని ఎస్పీ పేర్కొన్నారు.

## జాతీయ రహదారిపై దోపిడీ

సంగారెడ్డి, అక్టోబర్ 13( జనం సాక్షి) అందోల్, జోగిపేట జాతీయ రహదారి పై దారి దోపిడీ జరిగింది. మద్యం మత్తులో ఇద్దరు యువకులు వీరంగం సృష్టించారు. సోమవారం రాత్రి అల్మాయిపేట వద్ద 161 జాతీయ రహదారిపై దంపతులపై దాడికి పాల్పడ్డారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భక్తుల వీరప్ప, అయన సతీమణి టేక్మాల్ మాజీ సర్పంచ్ వరలక్ష్మిలు సంగారెడ్డి నుంచి జోగిపేట వైపు కారులో వస్తుండగా అల్మాయిపేట వద్ద జాతీయ రహదారిపైకి రాగానే అందోల్ గ్రామానికి చెందిన కటికే జాఫర్, షాహిద్‌లు బైకును కారుకు అడ్డుగా పెట్టారు. బూతు మాటాలు తిడుతూ కారును నడుపుతున్న వీరప్పను బయటకు లాగి విచక్షణ రహితంగా దాడి చేసి చొక్కాను చించేశారు. మరో వ్యక్తి కారు డ్రైవింగ్ సీటులో కూర్చుని కారులోనే ఉన్న మాజీ సర్పంచ్ వరలక్ష్మి మెడలో బంగారు నగలను లాక్కునే ప్రయత్నం చేస్తుండగా, అమె వారించింది. ఈ క్రమంలో ఆమెపై కూడా దాడికి పాల్పడ్డారు. అటువైపుగా వేళ్తున్న వారు ఇద్దరు యువకులను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న వారిపైకి కూడా దాడి చేసే ప్రయత్నం చేశారు. వీరప్ప వెంటనే అతని భార్య వరలక్ష్మితో అక్కడి నుంచి కారులో జోగిపేటకు చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మద్యం మత్తులో ఉన్న ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్‌కు చేరుకుని, ఆయనను పరామర్శించారు. మద్యం మత్తులో ఉన్న కటికే జాఫర్, షాహిద్‌లను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పాండు తెలిపారు. స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు వీరప్ప దంపతులపై జరిగిన దాడిని ఖండించారు.

## డబుల్ బెడ్ రూమ్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి



అమీన్పూర్, (జనం సాక్షి) : అమీన్పూర్ మున్సిపల్ పరిధి లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి తెలిపారు. సోమవారం అమీన్పూర్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ప్రధానంగా మంచినీరు, నిరంతర విద్యుత్, పాఠశాల, అంగన్వాడి తదితర సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. త్వరలో స్థానిక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో నాయకులు ఉపేం దర్ రెడ్డి, మల్లేష్, ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్ష పీఠం దక్కేదెవరికో?

(మొదటి పేజీ తరువాయి)

జోరుగా చర్చ జరుగుతుంది.పార్లమెంటు పరిది లోని నాగర్ కర్నూల్, వనపర్తి,గద్వాల జిల్లాల డిసిసి అధ్యక్షుల ఎన్నికల పరిశీలకులుగా వచ్చిన పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణస్వామి ఆదివారం జిల్లాకు చేరుకున్నారు.నాగర్ కర్నూల్ లో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలు, నాయకుల తో సమావేశం నిర్వహించి అభిప్రాయాలను సేకరించి దరఖాస్తులను స్వీకరించారు.సోమవారం అచ్చంపేట,కొల్లాపూర్ నియోజక వర్గాల్లోనూ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి అందరి అభిప్రాయాలను సేకరించారు.అధ్యక్ష పదవికి ఈ నెల 14 వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలుస్తుంది.అన్ని నియోజక వర్గాల నుండి ఆశావహులు అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. దరఖాస్తులను ఈ నెల 22 లోగా అధిష్ఠానంకు పంపనున్నట్లు ఎన్నికల పరిశీలకులుగా వచ్చిన నారాయణస్వామి విలేకరుల సమావేశంలో తెలిపారు.జిల్లావ్యాప్తంగా పలువురు సీనియర్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు ఎక్కువ సంఖ్యలో దరఖాస్తు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.వీరిలో ప్రధానంగా నాగర్ కర్నూల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి,మాజీ జడ్పీటిసి సభ్యురాలు కొండా మణెమ్మ తో పాటు మరో 13 మంది దరఖాస్తు చేసుకున్నారు.అచ్చంపేట నియోజకవర్గం నుండి పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది కొత్త శ్రీనివాసులు,కొల్లాపూర్ నియోజక వర్గం నుండి మంత్రి జూపల్లి కృష్ణారావు సన్నిహితుడు పెద్ద కొత్తపల్లి మండల తాజా మాజీ ఎంపిపి సూర్య ప్రతాప్ గౌడ్,మరొకరు పాఠశాల కరస్పాండెంట్,రియల్ ఎస్టేట్ వ్యాపారి కొల్లాపూర్ మండలం రామాపురం గ్రామానికి చెందిన రాము యాదవ్,కల్వకుర్తి నియోజకవర్గం నుండి తాండ్రకు చెందిన పార్టీ సీనియర్ నాయకుడు,వంశీ చంద్ రెడ్డి సన్నిహితుడు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి లు మాత్రం ప్రధానంగా రేసులో ఉన్నట్లు సమాచారం.ఇంకొక వైపు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల బీసీలకు 42శాతం రిజర్వేషన్ వెల్లడించిన నేపథ్యంలో డిసిసి అధ్యక్ష స్థానాన్ని అదే దమాషా ప్రకారం లేదా మహిళా రిజర్వేషన్ ను పరిగణలోనికి తీసుకుని అధిష్టానం నన్నే నియమించవచ్చని నాగర్ కర్నూల్ మాజీ జెడ్పిటిసి సభ్యురాలు గగలపల్లి గ్రామానికి చెందిన కొండా మణెమ్మ ధీమాతో ఉన్నట్లు సమాచారం. ఇకొక వైపు అన్ని జిల్లాల కు డిసిసి అధ్యక్ష పదవులను ఆ జిల్లాలోని ఎమ్మెల్యేలలో ఎవరికో ఒకరికి సామర్థ్యం గల ఎమ్మెల్యే కే అప్పజెప్పాలని ఏఐసీసీ అధిష్టానం యోచిస్తున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలలో కొల్లాపూర్ నుండి గెలుపొందిన జూపల్లి మంత్రిగా కొనసాగుతున్నారు. అచ్చంపేట నుండి గెలుపొందిన చిక్కుడు వంశీకృష్ణ ఏఐసీసీ ఉపాధ్యక్షునిగా పని చేస్తున్నారు. ఎంత మంది రేసులో ఉన్నా రాజేష్ రెడ్డి కే డిసిసి అధ్యక్ష పీఠం దక్కుతుందని పార్టీ శ్రేణులు చర్చించు కుంటున్నాయి.ఇదిలా ఉండగా ఎలాంటి విమర్శలు,విబేధాలకు తావులేకుండా డీసీసీ అధ్యక్ష పదవిని చేపట్టేందుకు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి స్వయంగా ముఖ్యమంత్రితో పాటు పార్టీ రాష్ట్ర,జిల్లా నేతలతో కసరత్తు చేస్తున్నారని స్వంత పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# ధాన్యం.. సంసిద్ధం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

అదనపు కలెక్టర్ రెవెన్యూ ఛీమ్య నాయక్, పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాధ్, డి ఎం జగన్, డి ఆర్ డి ఓ పీడీ ఉమాదేవి తో కలిసి వీసీ కి హాజరయ్యారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఖరీఫ్ 2025-26 సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ప్రభుత్వం వరి ధాన్యం గ్రేడ్-%ఖ% రకానికి రూ. 2389, కామన్ రకానికి రూ. 2369 మద్దతు ధర కల్పిస్తోందని, సన్న రకం వరికి రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుంది అన్నారు.కాబట్టి, సకాలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు పీపీసీ లకు ధాన్యం తెచ్చిన తర్వాత ఆలస్యం కాకుండా కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.వరి ధాన్యం కొనుగోళ్ళ పర్యవేక్షణకు సూపెర్వైజరి కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.గన్నీ బ్యాగులు, ధాన్యం క్లీన్ చేసే యంత్రాలు, బరువు కొలిచే యంత్రాలు, తేమ కొలిచే డిజిటల్ కాలిపర్స్, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదనంగా సామాగ్రి ఏదేనా అవసరం ఉంటే ఇండెంట్ పంపాలన్నారు, ఇదివరకే పంపి ఉంటే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. అదేవిధంగా, ఈ సీజన్ బ్యాంకు గ్యారంటీ లు సమర్పించిన మిల్లర్లకే ధాన్యం కేటాయించడం జరుగుతుందని స్పష్టం చేశారు. సీఎంఆర్ ధాన్యాన్ని వేగంగా సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ నెలాఖరుకు దాదాపు అన్ని పీపీసీ లకు పూర్తి స్థాయిలో ధాన్యం వచ్చే అవకాశం ఉందని, ఆలోపు అన్ని సిద్ధం చేయాలన్నారు.పీపీసీ లలో కావాల్సిన అన్ని సామాగ్రి అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.గన్నీ బ్యాగులు, ధాన్యం క్లీన్ చేసే యంత్రాలు, బరువు కొలిచే యంత్రాలు, తేమ కొలిచే డిజిటల్ కాలిపర్స్ సహా అన్ని రకాల సామాగ్రి అన్ని పీపీసీ లలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పీపీసీ లలో రైతుల ధాన్యం తడవకుండా కావాల్సినన్ని టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సన్న దొడ్డు రకం ధాన్యానికి ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు చేయాలన్నారు. పీపీసీ ఇంచార్జి లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడానికి ఏర్పాటు చేయాలన్నారు.సమావేశంలో డీసీఓ రాణి, డీటీఓ మానస, డి ఏ ఓ ఆంజనేయులు గౌడ్, మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు చర్యలు

### టెండర్ ప్రక్రియలను వేగవంతం చేయండి - అధికారులతో కలెక్టర్ సమీక్ష



సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 13( జనం సాక్షి) : ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు తక్షణ చర్యలు చేపట్టాలని, జిల్లాలో రోడ్డు రవాణా సౌకర్యాలు లేని గిరిజన తండాలకు వెంటనే రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించాలని ప్రధాన రోడ్లతో ఆ గిరిజన తండాలు అనుసంధానమయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ,ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి లతో కలిసి గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులు, కల్వర్టులు, మట్టి రోడ్లను త్వరితగతిన మరమ్మతు చేసి, రవాణా సౌకర్యాలకు ఇబ్బందులు కలుగ కుండా పునరుద్ధరించాలని కలెక్టర్ సూచించారు. ఎస్టీ, ఎస్‌డిఎఫ్ నిధులు సమర్థవంతంగా వినియోగించి, రహదారి కనెక్టివిటీ కల్పించాలని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా పంచాయతీరాజ్ విభాగం నుండి మంజూరైన రహదారుల పనులకు టెండర్ ప్రక్రియలను వేగంగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పాడైపోయిన రోడ్లు , కల్వర్ట్స్ లకు ఉపాధి హామీ పథకం కింద ప్రతిపాదనలు తీసుకుని తక్షణమే పనులు ప్రారంభించాలని సూచించారు.గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న రహదారి నిర్మాణ పనులను కూడా సమీక్షించారు.గిరిజన తండాలకు రహదారి కనెక్టివిటీ, అన్ని ప్రధాన తండాలలో రహదారులు అందుబాటులోకి వచ్చేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, కొనసాగుతున్న రోడ్ పనులపై వివరాలను అధికారులు సమర్పించారు. ఈ సమీక్షలో పంచాయతీరాజ్ సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆర్ అండ్ బి డివిజనల్ ఇంజనీర్, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగాధిపతులు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

గట్టు, అక్టోబర్ 13 (జనం సాక్షి) : గట్టు మండలం చాగదోన గ్రామంలో ఎస్. జయపుత్ర కు పెరలసిస్ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ వ్యాధితో ఇంటికే పరిమితం కావడం ద్వారా వారి కుటుంబం ఆర్థికపరంగా ఇబ్బందికరంగా ఉండటం వల్ల ఆయన స్వగృహమునకు వెళ్లి జయపుత్ర కు సీఎం సహాయనిధి ద్వారా 44000/- రూపాయల చెక్కును గద్వాల శాసనసభ్యులు ఆదేశాల మేరకు మాజీ ఎంపీపీ జె విజయ్ కుమార్ అందించారు. కార్యక్రమంలో తిరుమల్ గౌడు, బోయ శివప్ప, వడ్డే ఉసేని, వడ్డే నాగన్న, విబి వీరన్న, మూల లక్ష్మన్న, ఎస్ దేవన్న ఎస్ సామేలు, ఫకీర్, ఎస్. వీరన్న, ప్రవీణు,రాజు,రవి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కాలభైరవ ఆలయంలో రుద్రాభిషేకం




**సంగారెడ్డి, అక్టోబర్ 13 (జనంసాక్షి):** సదాశివపేట మండలంలోని ఆరూర్ గ్రామ శివారులో గల శ్రీ కాలభైరవ ఆలయంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా రుద్రాభిషేకం నిర్వహించారు. కార్యక్రమానికి వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అర్చక పురోహిత సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులకు వీరశైవ లింగాయత్ సమాజం నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## మాలిపటేల్ ప్రభుకు రాష్ట్రస్థాయి పురస్కారం



**సంగారెడ్డి, అక్టోబర్ 13 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్ట ణంలోని శాంతినికేతన్ విద్యాలయం కరస్పాండెంట్ మాలి పటేల్ ప్రభు కు రాష్ట్రస్థాయి పురస్కారం దక్కింది. ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటిక్యాల పురుషోత్తం చేతుల మీదుగా హైదరాబాదులోని బిపిఆర్ ఆడిటోరియంలో 2025-26 విద్యా సంవత్సరానికి ఉత్త మ మెంటర్ అవార్డును ప్రధానం చేశారు. పుర స్కారం రావడానికి సహకరించిన రాష్ట్ర స్థాయి నాయకులు శేఖర్ రావు, యాదగిరి, జయ సింహ గౌడ్, పూసల లింగా గౌడ్, ప్రశాంత్ కుమార్, జిల్లా నాయకులు వెంకటేశం, ఆంథోనీ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## డిప్యూటీ డిఎంహెచ్ఓ పల్స్ పోలియో పరిశీలన



**న్యాల్ కల్, అక్టోబర్ 13, (జనంసాక్షి) :** ఐదేళ్ల లోపు చిన్నారులు పోలియో బారిన పడకుండా చేపట్టే.. "పల్స్ పోలియో" కార్యక్రమాన్ని జహీరాబాద్ డివిజన్ డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ గాయత్రి పరిశీలించారు. సోమవారం మండలం కేంద్రమైన న్యాల్ కల్ (ప్రాథమిక ఆరోగ్య కేంద్రం), మిర్జాపూర్ (బి) (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) కేంద్రాలను పరిశీలించారు. రెండు రోజులుగా కొనసాగిన పల్స్ పోలియో కార్యక్రమ వివరాలను నేరుగా పరిశీలించారు. అనంతరం న్యాల్ కల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో.. సిహెచ్ఆర్ నిధులు రూ:16లక్షలతో చేపడుతున్న పలు పనులను నేరుగా పరిశీలించారు. న్యాల్ కల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఐదు సంవత్సరాల లోపు 2664 గురు చిన్నారులకు గాను 2554 గురి చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని స్థానిక వైద్యాధికారి డాక్టర్ జైన్ అమృతరాజ్ వివరించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం నాటికి 95 శాతం మేర పల్స్ పోలియో కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ జైన్ అమృతరాజ్, సిహెచ్ఓ మొగులయ్య, ఆరోగ్య సిబ్బంది సుదర్శన్, ఆశా కార్యకర్తలు, పర్యవేక్షకులు, పాల్గొన్నారు.

## భౌతికకాయాన్ని సందర్శించిన గద్వాల బిఆర్ఎస్ నాయకులు



**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 13 (జనంసాక్షి):** గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిటిసి దుబన్న కోడలు మానస పాము కాటికి గురై మృతి చెందింది. సోమవారము విషయం తెలుసుకుని గద్వాల పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు మార్చురీ నందు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో రాజారెడ్డి, బీచుపల్లి, వెంకటేష్ నాయుడు, చిన్న యాదవ్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలి

### ఆర్.డి.ఓ జయ చంద్రా రెడ్డి



**తూప్రాన్ అక్టోబర్ 13(జనంసాక్షి):** ఎన్నికల సిబ్బంది ప్రభుత్వం నిబంధన ప్రకారమే పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని తుఫాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి తెలిపారు. తూప్రాన్ డివిజన్ పరిధిలో ఉన్న 6 మండలాలలో జరగబోయే జెడ్పీటీసీ , ఎంపీటీసీ , సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సిబ్బందికి ఈరోజు శిక్షణా కార్యక్రమం లో పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే రిటర్నింగ్ ఆఫీసర్లు, సహాయ అధికారులు, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు. శిక్షణలో నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, తుది జాబితా ప్రకటించడం, పోలింగ్ మరియు ఓట్ల లెక్కింపు వంటి అన్ని దశలపై అధికారులకు సమగ్ర అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా నామినేషన్ ప్రక్రియపై వివరంగా చర్చించారు ు అభ్యర్థులు సమర్పించవలసిన అవసరమైన పత్రాలు, ఫీజు, అర్హత ప్రమాణాలు, సమర్పణకు గడువు తేదీలు మరియు నిబంధనలు స్పష్టంగా తెలియజేశారు. అదేవిధంగా ఎన్నికల నిబంధనల ఉల్లంఘనపై తీసుకునే చర్యలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట అమలు, ఎన్నికల సమయంలో శాంతి భద్రతల నిర్వహణ వంటి అంశాలపై కూడా అధికారులకు మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులు సూచించారు. శిక్షణలో పాల్గొన్న సిబ్బంది తమకు అప్పగించబడిన బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారులు ఎంపీడీవోలు, పంచాయతీ రాజ్ అధికారులు, రిటర్నింగ్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రటరీ లు హాజరయ్యారు.

## ఇంటి ఆవరణలో దొరికే ఆకుకూరల్లో మంచి పోషకాలు

- తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషణ లభిస్తుంది
- ఎల్.శ్రీనివాస్,పోషణ అభియాన్ సమన్వయకర్త




**నంగునూరు, అక్టోబర్ 13 (జనంసాక్షి):** ఇంటి ఆవరణలో దొరికే ఆకు కూరలతో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహారం లభిస్తుందని పోషణ అభియాన్ సమన్వయకర్త ఎల్.శ్రీనివాస్ అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరులో సోమవారం పోషకాహార సదస్సు నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్త తోట పద్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ ఎల్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మొలకెత్తిన విత్తనాలు, చిరు ధాన్యాలతో కూడిన ఆహారాన్ని సకాలంలో తీసుకోవాలన్నారు. సమతుల ఆహారం తీసుకుంటే ఎలాంటి రోగాలు రావని చెప్పారు. వైద్య ఆరోగ్య అధికారి శివకుమార్ మాట్లాడుతూ కాల్షియం కల్గిన ఆహారం తీసుకోవడం వల్ల ఎముకలు కండరాలు బలంగా ఉంటాయని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలలో అందించే బాలామృతంలో అధిక పోషకాలు ఉంటాయని చెప్పారు. ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు పి.రజిత మాట్లాడుతూ కాల్షియం, మినరల్స్, ఐరన్,కోసం బెల్లం, పప్పులు, చిరుధాన్యాలు, పాలు, బొప్పాయి, నిమ్మ, దానిమ్మ, జామ పళ్ళు తినాలని, దీనివల్ల ఆరోగ్యాలు బాగుంటాయన్నారు. ఆరోగ్యశాఖ అధికారులు రాజేందర్, ఏఎన్ ఏం. సామ్రాజ్యం, అంగన్ వాడి కార్యకర్తలు తోట పద్మ, రమణ, వసంత, ఎం.లక్ష్మి, ఇందిర రాజమల్లవ్వ, విమల, ఆశ కార్యకర్తలు అరుణ, లావణ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలకు శ్రీమంతం జరిపారు. ఆరు మా వయసు కలిగిన పిల్లలకు అన్నప్రాసన, మూడేళ్లు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. గ్రామంలోని తల్లులు, గర్భవతులు, కిషోర బాలికలు, బాలింతలు పాల్గొన్నారు.

## ఆవుకు ఒకే కాన్పులో రెండు దూడలు



**ఉర్కొండ అక్టోబర్ 13, (జనంసాక్షి):** నాగర్ కర్నూలు జిల్లా ఉర్కొండ మండలంలోని బొమ్మరాజు పల్లి గ్రామంలోని రాఘవేందర్ యాదవ్ రైతుకు చెందిన పాడి ఆవు ఒకే కాన్పులో రెండు దూడలకు జన్మనిచ్చిన అరుదైన సంఘటన చోటు చేసుకుంది. పాడి ఆవు రెండు ఆవుదూడ లకు జన్మనివ్వడంతో గ్రామస్తులు వాటిని చూ సేందుకు ఎగబడ్డారు. ఆవు దూడలు కూడా ఆ రోగ్యంగా ఉన్నాయి. గతంలో రెండు కాన్పుల్లో ఒక్కో దూడకు జన్మనిచ్చిన ఆవు ఈ సారి రెండు ఆవుదూడలకు జన్మనివ్వడం ఆనందంగా ఉంద ని రైతు తెలిపారు. ఈ విషయమై పశువైద్యాధికారి వివరణ కోరగా ఒక్కోసారి ఇలా జరగడం సర్వసాధారణమని తెలిపారు.

## శ్రీ హజరత్ ఖాజా సయ్యద్ షా యూసుఫొద్దీన్ ఉర్సు ఉత్సవాలు



**ఉర్కొండ అక్టోబర్ 13, (జనంసాక్షి):** మండల కేంద్రంలోని కోదాడ జడ్చర్ల జాతీయ రహదారి పక్కన వెలసిన శ్రీ హజరత్ ఖాజా సయ్యద్ షా యూసుఫుద్దీన్ దర్గా ఉర్సు ఉత్సవాలు ఆదివారం రోజు మొదలయ్యాయి. ఆదివారం రోజు గందోత్సవం, దీపారా ధన, కత్ మే ఖురాన్ మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగే ఉత్సవాలకు మండల ప్రజలే కాక కల్వకుర్తి, డిండి , ఆమనగల్,జడ్చర్ల, నాగర్ కర్నూల్, అచ్చంపేట తదితర ప్రాంతాల నుండి భక్తులు గంధాన్ని ఊరేగింపుగా వేలాదిగా వచ్చి దర్గాని సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరుగుతుంది. దర్గాను దర్శించడంతో తమ కోరికలు నెరవేరుతాయని ,ఇక్కడ ఎంతో ప్రశాంతత లభిస్తుందని ఈ సందర్భ ంగా భక్తులు తెలియజేశారు. మూడు రోజుల వరుస ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్గా కమిటీ తరఫునుండి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని కుల మతాలకు అతీతంగా భక్తులు దర్గాను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని పీఠాధిపతులు శ్రీ హజరత్ కాజా సయ్యద్ షర్ఫుద్దీన్ చిస్తి తెలియజేశారు.

## పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని జిల్లా కలెక్టర్‌కు వినతి

**మల్దకల్,అక్టోబర్ 13 (జనంసాక్షి):** మండల పరిధిలోని నేతువానిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని సోమవారం నేతువానిపల్లి గ్రామస్తులు జిల్లా కలెక్టర్ బియం.సంతోష్ కు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రాథమిక పాఠశాలలో ఒకటి నుండి 5వ తరగతి వరకు 100 మంది విద్యార్థులకు ఒకే ఒక్క ఉపాధ్యాయురాలు ఉండడం ద్వారా విద్యా బోధన కుంటు పడిందని, కేవలం విద్యార్థులు తరగతి గదులకే పరిమితం అవుతున్నారని, విద్యార్థుల నిష్పత్తి ప్రకారం వెంటనే ముగ్గురు ఉపాధ్యాయులను పాఠశాలకు నియమించాలని తెలిపారు.పాఠశాలలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు పొలంబాట పడుతున్నారని,ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం వెంటనే ఉపాధ్యాయులను నియమించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాజీ సర్పంచ్ నేతన్న, తిమ్మప్ప, వీరన్న, తిమ్మప్ప, సుధాకర్,సవారన్న, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.



## మిద్దె పైనుంచి జారిపడి వ్యక్తి మృతి



**చారకొండ, అక్టోబర్ 13(జనంసాక్షి):** ఇంటి మిద్దె మీద నుంచి జారీ కింద పడి ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం మండలంలోని సారంబండ తండా చెందిన ఇస్లావత్ ధన్ కోటి (44), ఈనెల1న మిద్దె ఎక్కి ప్రమాదవశత్తు జారి పడడంతో తలకు తీవ్ర గాయాల య్యాయి.దీంతో అతనికి కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించగా సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య బుజ్జితో పాటు ఇద్దరు కుమార్తె,ఒక కుమారుడు ఉన్నారు .సంఘటనపై కుటుంబ సభ్యులు సోమవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## నాగర్ కర్నూల్ జిల్లాకు 10 మంది టూరిస్ట్ పోలీస్‌లను నియమించిన తెలంగాణ ప్రభుత్వం

- నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పర్యవేక్షణ



**నాగర్ కర్నూల్, అక్టోబర్ 13(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా లోని ఆలయాల దగ్గర భక్తుల భద్రత, టూరిజం బోటింగ్ దగ్గర టూరిస్ట్ ల భద్రతకు ప్రాముఖ్యం కల్పిస్తూ నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 10 మంది టూరిస్ట్ పోలీస్ లను ప్రముఖ పర్యాటక కేంద్రాలలో టూరిస్ట్ ల రక్షణ కోసం నియమించడం జరిగింది. ప్రముఖ పర్యాటక కేంద్రాలు అనగా నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్న సోమశిల సింగోటం అమరాబాద్ మండలం క్రింద ఉన్న మద్దిమడుగు ఉమామహేశ్వరం ఆక్టోపస్ వ్యూ పాయింట్ మొదలగునవి వచ్చే పర్యాటకులకు వాటి యొక్క ప్రాముఖ్యతను వివరించడానికి , వచ్చే పర్యాటకుల యొక్క భద్రత కొరకు ఉమెన్ సేఫ్టీవింగ్ , పిల్లల భద్రత కొరకు నాగర్ కర్నూల్ జిల్లా నుంచి పర్యటక ప్రాంతాలలో 10 మంది టూరిస్ట్ కానిస్టేబుల్ ని రాష్ట్ర పర్యాటక విభాగం కు కేటాయిం చడం జరిగింది. వచ్చే పర్యాటకులకు ఎలాంటి ఆటంకం కలగకుండా అన్ని విధాలుగా భద్రత కల్పించాలని జిల్లా ఎస్పీ పదిమంది టూరిస్ట్ పోలీసులకు దిశా నిర్దేశాలు చేయడం జరిగింది.

## ప్రజావాణికి 21 ఫిర్యాదులు



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు.జిల్లా కలెక్టర్ ప్రజావాణి హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 21 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, కలెక్టరేట్ ఏవో జయసుధ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరద కాల్వల నిర్మాణానికి అదనపు నిధులు తీసుకొస్తా

### జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల, అక్టోబర్ 13 (జనంసాక్షి):** జడ్చర్ల పట్టణంలో వరద నీటి కష్టాలను శాశ్వతంగా తొలగించడానికి అవసరమైన అదనపు నిధులను తీసుకువస్తానని, జడ్చర్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. వరద నీటి కాల్వల నిర్మాణం కోసం ఇది వరకే మంజూరైన రూ.14 కోట్లు కాకుండా, ప్రస్తుతం రోడ్లు, డ్రైన్ల కోసం రూ.12.5 కోట్లు కూడా మంజూరయ్యాయని, ఇవి కాకుండా మరో రూ.70 కోట్లు జడ్చర్ల అభివృద్ధి కోసం తీసుకురావడానికి కృషి చేస్తున్నానని వెల్లడించారు. జడ్చర్ల, బాదేపల్లి, కావేరమ్మపేట ప్రాంతాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. జడ్చర్లలో రూ.14 కోట్లతో చేపడుతున్న వరద కాల్వల (స్ట్రామ్ వాటర్ డ్రైన్స్) నిర్మాణానికి అనిరుధ్ రెడ్డి సోమవారం శంఖుస్థాపన చేసి, నిర్మాణ పనులను ప్రారంభించారు. జడ్చర్ల పట్టణంలో భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు ముంపునకు గురవుతున్న ప్రాంతాలకు సంబంధించిన వీడియోను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మీడియా ప్రతినిధులనుద్దేశించి మాట్లాడారు. పట్టణంలో వరద నీటి కష్టాలను పూర్తిగా తొలగించడానికి, వాన నీళ్లు రోడ్లపై నిలుకుండా చేయడానికి వరద కాల్వల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. దీనికోసం ప్రస్తుతం తీసుకొచ్చిన నిధులు కాకుండా అదనపు నిధులను తీసుకురావడానికి కృషి చేస్తామని చెప్పారు. పట్టణ ప్రగతి లో భాగంగా ప్రస్తుతం మంజూరైన రూ.12.5 కోట్ల నిధులలో రూ.5 కోట్లను జడ్చర్ల పాత బజారు ప్రాంతానికే కేటాయించాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. కావేరమ్మపేట కూడా తమ సొంత గ్రామమే అని ఆ ప్రాంతాన్ని కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ కౌన్సిలర్లు కూడా తమ ప్రాంతాలకే నిధులన్నీ ఇవ్వాలని పట్టుబట్టకుండా అన్ని ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.



**అభివృద్ధి చేయని రియల్టర్లను ప్రజలు నిలదీయాలి: ఎమ్మెల్యే**

జడ్చర్ల ప్రాంతంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారులు తాము వేసిన లే అవుట్లలో రోడ్లు, డ్రైన్లు, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసిన తర్వాత మాత్రమే మున్సిపాలిటీ మార్టిగేజ్ ను విడుదల చేయాల్సి ఉండగా, ఎలాంటి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయకుండానే గతంలో ఉన్న బీఆర్ఎస్ నేతల సహకారంతో మార్టిగేజ్ ను విడిపించుకుపోయారని విమర్శించారు. వాళ్లు చేయాల్సిన పనులు అప్పుడు చేయకపోగా ప్రైవేటు లే అవుట్లలో అభివృద్ధి చెందిన నివాసిత ప్రాంతాలను అభివృద్ధి చేసే భారం తమ మీద పడిందని వాపోయారు. ఈ సందర్భంగా కొందరు రియల్ వ్యాపారుల పేర్లను ప్రస్తావిస్తూ తాము చేయాల్సిన పనులు చేయకుండా తప్పించుకుపోయిన రియల్టర్లను నడిరోడ్డున నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత,అధికారులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ బిల్డథాన్ పై వీక్షించిన విద్యార్థులు,ఎంఈఓ



**మల్దకల్ అక్టోబర్ 13 (జనంసాక్షి):** మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలోజా తీయ స్థాయిలో ప్రారంభమైన వికసిత్ భారత్ బిల్డథాన్ 2025 ప్రత్యక్ష కార్యక్రమాన్ని సోమవారం మండల విద్యాధికారి సురేష్ విద్యార్థిని విద్యార్థులతో కలిసి వీక్షించడం జరిగింది.యువత ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఉద్దేశించిన ఈ కార్యక్రమంను కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రారంభించారు. దేశంలో ఆవిష్కరణల ను బలోపేతం చేయడంతో పాటు యువతను వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వా మ్యం చేయడానికి కేంద్రం సరికొత్త కార్యక్రమాన్ని నిర్వహించను ంది.కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వికసిత్ భారత్ బిల్డథాన్ 2025 లో ఉత్సాహంగా పాల్గొనా లని,దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఎంఈఓ సురేష్ విద్యార్థులతో మాట్లాడుతూ.. విక్షిత్ భారత్ -2047లో భాగంగా భారతదేశ స్వాతంత్ర్య శతాబ్ది నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష్యంతో రూపొందించబడిన ఒక సమగ్ర పథకం.ఇందులో భాగంగా విక్షిత్ భారత్ బిల్డథాన్ అనేది 6వ తరగతి నుంచి 12వ తరగతుల విద్యార్థుల కోసం రూపొందించబడిన ఒక పోటీ అని ఈ కార్యక్రమం గురించి విద్యార్థులకు వివరించారు.

## 19న ఉమ్మడి జిల్లా స్థాయి స్పీడ్ సైకిలింగ్ పోటీలు

**మక్తల్, అక్టోబర్ 13 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి .మల్లారెడ్డి ,బి. విజయ కాంతారావు ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు తాన్ సింగ్, బి. గోపాలం, కోశాధికారి పిడి, బి. రూప తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14, 16, 18, సంవత్సరాల లోపు బాల బాలికలకు (5, 10కి.మీ), 18 సంవత్సరాలు పైబడిన మహిళలకు, పురుషులకు (10,20కి.మీ) పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలను మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ నుండి కొత్త గార్లపల్లి రోడ్డు లో నిర్వహించి, గెలుపొందిన వారికి సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేసినట్లు తెలిపారు. ఈనెల 31 నుండి నవంబర్ 2 వరకు రంగారెడ్డి జిల్లాలో జరుగు రాష్ట్ర స్థాయి సైకిల్ పోటీలకు పంపుతామని అన్నారు. సైకిలింగ్ పోటీలలో పాల్గొను వారు సొంత సైకిల్ తో, హెల్మెట్, బోనఫైడ్, ఆధార్ కార్డ్, క్రీడా దుస్తులు ధరించి, పాస్పోర్ట్ ఫోటోలతో మక్తల్ స్టేడియం గ్రౌండ్లో రిపోర్టు చేయాలన్నారు.



## ప్రధాని, ఎంపి చిత్ర పటాలకు క్షీరాభిషేకం

- ప్రధాని మోదీ రైతు పక్షపాతి
- లక్ష్మి శ్యామ్ సుందర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13(జనంసాక్షి):** వెనుక బడిన జిల్లాల రైతుల శ్రేయస్సు కోసం ప్రధాని నరేంద్రమోడీ పిఎం దన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రధాని నరేంద్రమోడీ,ఎంపి.డికె. అరుణ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కెంచే శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్ మాట్లాడుతూ ఈ పతకంకింద నారాయణపేట జిల్లా ఎంపిక కావడం జిల్లా రైతుల అదృష్టమని అన్నారు.పిఎందన్ ధాన్య కృషి యోజన ద్వారా వ్యవసాయం దాని అనుబంధ రంగాల్లో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.ఈ పథకం 6 ఏళ్ల పాటు కొనసాగుతుందని ఏడాదికి జిల్లాకు 240 కోట్ల నిధులు మంజూరు అవుతాయని తెలిపారు.దీంతో వెనుక బడిన జిల్లాల్లో వ్యవసాయ రంగం కొత్త పుంతలు తొక్కుతోందని అన్నారు.నారాయణపేట జిల్లా ను ఈ పథకం మంజూరు చేసిన ప్రధాని నరేంద్రమోడీ కి అందుకు కృషి చేసిన పాలమూరు ఎంపి డి కే అరుణకు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు రఘువీర్ యాదవ్,రఘు రామయ్య గౌడ్ ,మిర్చి వెంకటయ్య,సత్య రఘు పాల్, గోపాల్ యాదవ్,శ్రీపాద,శ్యామ్ సుందర్ రావు,వద్దే దత్తు,మాజీ సర్పంచ్ శివప్ప,పల్ల రఘు ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్దకల్ ఎంఆర్ఐగారవితేజ నియామకం

మల్దకల్ అక్టోబర్ 13 (జనంసాక్షి) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల ఎంఆర్ఐ గా రవితేజ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.మానవపాడు మండలం నుండి ఇక్కడికి వచ్చారు.ఇక్కడ పనిచేస్తున్న ఎమ్మార్ఐ మధు డిప్యూటేషన్ పైమానవపాడు మండలానికి వెళ్లారు.ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ గ్రామాలలోప్రజలు, రైతులు,విద్యార్థులు అధికారులకు సహకరించాలని ఆయన సూచించారు. అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేయడం ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

## ఎంఈఓ జయశంకర్




**ఖిల్లా ఘనాపురం , అక్టోబర్, 14, (జనంసాక్షి) :** ఖిల్లా ఘనాపురం మండల పరిధిలోని సోలిపూర్ గ్రామంలో సోమవరం స్థానిక ఖిల్లా ఘనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు శ్రీ జోషి గోపాల్ శర్మ పాఠశాల 255 లకు విద్యార్థులకు 30,0 00 వేలు విలువ చేసే టై, బెల్ట్, గుర్తింపు కార్డులు, షూ లను పాఠశాల సిబ్బంది సమక్షంలో వారి చేతుల మీదుగా విద్యార్థులకు అందించటం జరిగింది. ఈ సమావేశం లో ముక్య అతిధులు గా పాల్గొన్న మండల విద్యాధికారి జయశంకర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా ఉన్నత శిఖరాలని ఎవరోదించాలని పట్టుదల క్రమ శిక్షణ తో ఉంటే విద్యార్థులు సదుంచలేనిది ఏమిలేదని అన్నారు. సోలిపూర్‌జి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సొంత ఖర్చులతో తన వంతు సహాయం చేసిన గోపాల్ శర్మ గారికి విద్యార్థుల తరపున కృతజ్ఞత లు తెలుపుతున్నామని అన్నారు అనంతరం , దాత గోపాల్ శర్మ , మాట్లాడుతూ విద్యార్థులందరు ప్రతి రోజు పాఠశాల కు వచ్చి చక్కగా చదువుకోవాలని పాఠశాలకు తల్లిదండ్రులకు పుట్టి నా గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు , మండల విద్యాధికారి జయశంకర్ , గ్రామ వాస్తవ్యులు శేఖర్ రెడ్డి, పోచ రవీందర్ రెడ్డి ,పాఠశాల ఉపాధ్యాయులు అజీమ్ భాష, శ్రీనివాస్ , పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎస్పీ



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి):** జిల్లా నూతన ఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్పీ డాక్టర్ వినీత్ సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన ఎస్పీ కి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అభివృద్ధి, శాంతి భద్రతల పరిరక్షణ కు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

# కుద్ర పుజాలు కలకలం



**మక్తల్, అక్టోబర్ 13 (జనంసాక్షి)** : మక్తల్ మండల పరిధిలోని మద్వార్ గ్రామ సమీప ంలో ప్రధాన రహదారిపై గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు నిర్వహించారు. దీంతో ఆ గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. నిన్న రాత్రి మద్వార్ గేటు నుండి మద్వార్ గ్రామానికి వెళ్లే దారిలో ఊరికి దగ్గరలో మేకపోతును గొంతు కోసి బలి ఇవ్వడంతోపాటు గుమ్మడికాయలు నిమ్మకాయలు కుంకుమ పసుపు చల్లి క్షుద్ర పూజలు నిర్వహించారు. మరికొన్ని చోట్ల కుంకుమ పసుపు బీరు బాటలు గుమ్మడికాయలు కొట్టి రక్తం చల్లిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. గుమ్మడికాయలు నిమ్మకాయలు కోసి వేయడం తో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి గ్రామ యువకులు100 డైల్ కి ఫోన్ చేయగా రాత్రి పోలిసులు పెట్రోలింగ్ చేశారు. ఈ రోజు ఉదయం గుర్తించిన గ్రామస్తులు విచారణ క్షుద్ర పూజలు ఎవరు నిర్వహించారని తెలియక అయోమయంలో ఉన్న గ్రామస్తులు మక్తల్ యస్ ఐ భాగ్య లక్ష్మారెడ్డికి విషయాన్ని తెలియజేయగా వారు గ్రామ ప్రజలు ఎలాంటి భయాందోళన చెందాల్సిన అవసరం లేదని అవసరమైతే పెట్రోలింగ్ చేస్తామని అన్నారు. ఈ విషయమై గ్రామస్తులను సంప్రదించగా ఎప్పుడూ తమ ఊర్లో ఇలాంటి సంఘటనలు జరగలేదని అన్నారు.

# విద్యార్థులకు వ్యాస రచన పోటీలు



**మక్తల్, అక్టోబర్ 13 (జనంసాక్షి) :** మక్తల్ పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ప్లే గ్రౌండ్ స్కూల్) లో సోమవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాస ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు చేతుల పరిశుభ్రత పై అవగాహన కల్పించడంతో పాటు అదే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహి ంచారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం చంద్రశేఖర్, అంగన్వాడీ టీచర్లు మంజుల, విజయలక్ష్మి, ఎస్.మంజుల, వెంకటమ్మ, చంద్రకళ, భాగ్యలక్ష్మి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పురస్కారాలు



**నారాయణపేట అక్టోబర్ 13 (జనంసాక్షి):** ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రాష్ట్ర (ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్) ఆధ్వర్యంలో బెస్ట్ టీచర్ అవార్డులను హైదరాబాద్ పంజాగుట్ట ఆడిటోరియంలో అందించారు. నారాయణపేట జిల్లా నుంచి కృష్ణగోకులం స్కూల్ కరస్పాండెంట్ సుదర్శన్ రెడ్డి తో పాటు శ్రీహంసవాహిని స్కూల్ కరస్పాండెంట్ రాజేష్ కుమార్‌లు ఎంపిక య్యారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉన్నత మండలి వైస్ చైర్మన్ పురుషోత్తం రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానిం చి, బొకే, జ్ఞాపిక అందజేశారు. కార్పొరేట్ పాఠశాలల కంటే బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ లో చక్కటి బోధన జరుగుతుందని, చదువుతోపాటు క్రమశిక్షణ, మానవత విలువలు అందిస్తున్నారని గుర్తు చేశారు. నేటి కాలంలో విద్యను పొందే విద్యార్థు లు వారి జీవితంలో స్థిరపడే విధంగా శిక్షణ ఇవ్వాలని సూచించారు.

# బాల్య వివాహాలు లేని జిల్లాగా మార్చాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** నారాయణ పేటను బాల్య వివాహాలు లేని జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. బాల్య వివాహ ముక్త భారత్‌లో యాక్సెస్ టూ జస్టిస్, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భాగస్వామ్యంతో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో విజన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రచార బోర్డులను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్ పాల్గొన్నారు. అనంతరం విజన్ ఎన్ జీ వో సమన్వయ కర్త రవి కుమార్ మాట్లాడుతూ.. భారతదేశంలో 450 జిల్లాలో పనిచేస్తున్న 250 కీ పైగా ఎన్ జి ఓ లు, ప్రభుత్వంతో పాటు ఇతరుల మద్దతు తో గత రెండేళ్లుగా దాదాపు 4 లక్షలు బాల్య వివాహాలు నిరోధించడంలో సహాయపడిందన్నారు. అలాగే గ్రామాల లో, పట్టణాలలో బాల్య వివాహాలు నిర్వహించ వద్దని, పూజారులకు, ఫాస్టర్ మరియు ఇమామ్ లకు సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. నారాయణపేట జిల్లా బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చాలనే లక్ష్యంతో తమ సంస్థ పని చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో , జిల్లా ప్రాజెక్టు అసోసియేట్ నరేష్, కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్స్ రమేష్, స్వప్న పాల్గొన్నారు.

# పాఠశాలకు చెస్ బోర్డుల వితరణ

**వీపనగండ్ల, అక్టోబర్ 13 (జనంసాక్షి):** వీపనగండ్ల మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పాలమూరు ఎన్నారై ఫోరం దాతల సహకారంతో మేడిపల్లి యుగేందర్, దొడ్ల శివకుమార్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు కోసం చెస్ బోర్డులను మహిపాల్ రెడ్డి వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ చెస్ మేధస్సును, విభిన్న ఆలోచనలను పెంచుతుంది అని అన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి మండలస్థాయి, జిల్లాస్థాయి టోర్నమెంట్లు నిర్వహిస్తాము అని అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నరసింహ మాట్లాడుతూ క్రీడలు అనేది శరీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాని ఇస్తాయని, క్రీడలు సర్వతో ముఖాభివృద్ధికి దోహదపడతాయని,చెస్ ఆడడం వలన మెదడు చురుకుగా పని చేస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షబ్బీర్ అహ్మద్, వీపనగండ్ల కాంప్లెక్స్ ఇన్చార్జి హెచ్.ఎం. మహేష్,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు శంకర్ ప్రేమ్ నాయుడు, శ్రీనివాసులు, నిరంజన్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీకాంత్, శ్రీనివాసులు, సిఆర్పి వెంకటేష్, నాగరాజు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహాబుబ్‌నగర్ టౌన్ 13(జనంసాక్షి):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ పరిష్కారం చేయాలని ఆదేశించారు. సమావే శంలో జడ్.పి.సి. ఈ.ఓ వెంకట రెడ్డి,డి.ఆర్.డి.ఓ నర్సింహులు, ఆర్.డి. ఓ నవీన్,మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

## - మాజీ వైస్ ఎంపీపీ - కమ్మగోని వెంకటయ్య గౌడ్



**వెల్దండ అక్టోబర్ 13 (జనంసాక్షి) :** వెల్దండ మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామానికి చెందిన పోలే మహేష్ (31) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఉదయం ఉస్మానియా ఆస్పత్రిలో మరణించారు. మహేష్ ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషించుకునేవాడు. అతని అకాల మరణంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. మహేష్ కుటుంబానికి అండగా నేనున్నానంటూ మాజీ వైస్ ఎంపీపీ కమ్మగోని వెంకటయ్య గౌడ్ పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయంగా రూ 10,000 వేల రూపాయలను మహేష్ భార్య కు అందజేశారు. అతనికి భార్య ముగ్గురు కుమారులు వున్నారు. మృతుని కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు పోలే అశోక్, పోలే తిరుపతి, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యాటక రంగం అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం

## జిల్లా పర్యాటక అధికారి నరసింహ

**వీపనగండ్ల అక్టోబర్ 14 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 80 మంది పోలీస్‌లను డిప్యూటేషన్ పద్ధతిలో పర్యాటశాఖ కు కేటాయించడం చాలా సంతోషదాయకమని జిల్లా పర్యాటక అధికారి నరసింహ అన్నారు. డిప్యూటేషన్ ద్వారా జిల్లా కేంద్రానికి పది మంది నియమించబడిన పోలీసులు సోమవా రం జిల్లా పర్యాటక అధికారి నరసింహ కు నియామక పత్రాల ను అందించారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు కృషి అభినందనీయమని అన్నారు. రాష్ట్ర పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ యొక్క ధ్యేయమని అన్నారు.



## ఐపీఎస్ చావుకు కారణమైన చండీగఢ్ డిజిపిని సర్వీసు తొలగించాలి



**మహమ్మదాబాద్ /గండేడ్, అక్టోబర్ 13 (జనంసాక్షి) :** గండీడ్ మండల కేంద్రం లో ప్రెస్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బోరు కృష్ణయ్య మాట్లాడుతూ చండీగఢ్ రాష్ట్రంలో ఈనెల7న తెలుగు రాష్ట్రానికి చెందిన ఐపీఎస్ అధికారి పూరణ్ కుమార్ పైన పై స్థాయి అధికారులు డీజీపీ మరియు ఇతర అధికారులు ఇతనిపై కుల వివక్షతో అవమానం చేయడం వలన మానసిక క్షోభకు గురై తన సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది.దేశంలో కుల వివక్ష రోజు రోజుకు ఎక్కువగా అవుతుంది. సమాజంలో దళితులు ఒక ఉన్నతమైన స్థానంలో ఉన్న ఒక ఆఫీసర్ గా ఉన్న ఆధిపత్య వర్గాల ఆఫీసర్ల వలన ఎంతోమంది ఇబ్బంది పడుతున్నారు.ఏది ఏమైనా పూరన్ కుమార్ ఐపీఎస్ చావుకు కారణమైన చండీగఢ్ డిజిపి మరియు ఇతర అధికారులను సర్వీస్ నుంచి తొలగించి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండ్ చేయాలని అంబేద్కర్ సంఘం ఇతర ప్రజాసంఘాల తరఫున డిమాండ్ చేస్తున్నాము. కార్యక్రమంలో కస్లాపూర్ మాజీ ఎంపిటిసి ఎం.ఆశన్న ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య,గండీడ్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు హస్నాబాద్ వెంకటయ్య మండల ఎంఆర్పిఎస్ అధికార ప్రతినిధి రంగారెడ్డిపల్లి జె.వివేకనంద్, చిట్లపల్లి మల్కయ్య,చెక్క నర్సింలు,పెద్ద హనుమయ్య, చంద్రయ్య,అశోక్,గుముడాల నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం



**మల్దకల్ అక్టోబర్ 13 (జనంసాక్షి):** మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలోమహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్యర్యంలో సోమవారం అంతర్జాతీ య బాలికా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి డి సునంద హాజరై మాట్లాడుతూ బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు విద్య, పోషణ,చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ,హింస,బలవంతపు బాల్య వివాహంపై,వివక్షతపై అవగాహన పెంచడం అమ్మాయిలు,అబ్బాయిలు ఇద్దరికీ విద్యను అందించడం అవసరం అన్నారు.బాల్య వివాహాల వంటి ఆచారాలను అరికట్టడమే కాకుండా సమాజాభి వృద్ధికి మార్గం సుగమం చేయడమే బాలికల దినోత్సవ ముఖ్య ఉద్దేశం అని అన్నారు.జిల్లా విద్యా శాఖ అధికారి విజయ లక్ష్మి మాట్లాడుతూచిన్న వయసులోనే పెళ్లిలు చేయడం చట్ట రీత్యా నేరం అని చెప్పారు,అమ్మాయిలకు 18 సంవత్సరాలు పూర్తిగా నిండిన తర్వాతనే వివాహం చేసుకోవాలని అన్నారు.బాల్య వివాహం చేస్తున్నట్లు తెలిస్తే డయల్ 100 లేదా 1098 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లల కోసం ఈ బాల రక్ష భవన్ ఏర్పాటు చేశారని,బాలరక్ష భవన్ అందిచే సేవలు గురించి వివరించారు .ఆట పోటీలలో గెలుపొందిన బాలికలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ హేమలత,జిసిడిఓ హంపయ్య,ఎంఈఓ సురేష్, కేజీబీవీ ఎస్ఓ విజయలక్ష్మి, ఏఎస్ఐ ఈశ్వరయ్య, ఐసీపీఎస్ సిబ్బంది ప్రకాష్,చిల్డ్ లైన్,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన అక్షయ

**- చిన్నారిని సన్మానించిన రాష్ట్ర జంగమ అర్చక సంఘం**

**సంగారెడ్డి, అక్టోబర్ 13 (జనంసాక్షి):** అండర్ 14 రాష్ట్ర స్థాయి కరాట పోటీలకు ఎంపికైన సదాశివపేట పట్టణానికి చెందిన అక్షయకు సోమవారం సదాశివ పేట మండలం ఆరూర్ గ్రామ శివారులో కొలువైన కాలభైరవ స్వామి ఆలయ ప్రాంగణంలో రాష్ట్ర జంగమ అర్చక సంఘం జిల్లా అర్చక సంఘం ఆధ్వర్యంలో జంగమ సమాజానికి చెందిన మఠం అక్షయకు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలంటే కరాటే లాంటి విద్యలు ఎంత అవసరమన్నారు. ఇంకా మునుముందు పై స్థాయికి వెళ్లేలా అర్చకులు దీవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ,జిల్లా జంగమ అర్చక సంఘం అధ్యక్షులు, వీరయ్య స్వామి ,సంతోష్ స్వామి, గౌతమ్ స్వామి, అయ్యప్ప స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం





**మహబూబ్ నగర్ టౌన్ 13 (జనంసాక్షి):** ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ గురైన వ్యక్తులకు సకాలంలో సీపీఆర్ చేసి ప్రాణాలను రక్షించవచ్చని, దీనిపై ప్రతి ఒక్కరికీ అవగహన అవసరమని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో వైద్య శాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన సిపి ఆర్ (కార్డియో పల్మోనరీ రిససిటేషన్) అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీపీఆర్ పట్ల ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని,ప్రజా జీవితంలో అకస్మాత్తుగా కొందరికి కార్డియాక్ అరెస్ట్ జరిగి వచ్చి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, అలాంటి వారికి సీపీఆర్‌తో ప్రథమ చికిత్స అందజేస్తే ప్రాణా పాయ స్థితి నుంచి బయట పడుతారన్నారు. ఓ వ్యక్తికి ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ వచ్చినప్పుడు, వైద్య సహాయం అందేలోపు ఛాతీని 30 సార్లు నొక్కి, 2 శ్వాసలు ఇలా 6 సార్లు ఇవ్వడం (30:2 రేషియో) ద్వారా గుండెను సాధారణ స్థితికి తీసుకు రావచ్చని తెలిపారు. కార్డియాక్ హెల్త్ కేర్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు జిల్లాలోనూ ఈనెల 13 నుంచి 17 వరకు వారం రోజులపాటు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ విధానంపై గ్రామాల నుంచి పట్టణాల దాకా అందరిలోనూ అవగాహన పెంచేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ మెడికల్ ఆఫీసర్ లు డా మను ప్రియ,డా.శివ కాంత్ లు ప్రయోగపూర్వకంగా సిపిఆర్ ఎలా చేయాలో క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మధుసూదన్ నాయక్, జిల్లా వైద్య అధికారి డాక్టర్ పద్మజ డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.శశికాంత్, వివిధ శాఖల అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైద్య వృత్తి మానవాళికి గొప్ప వరం

ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లికార్జున్





**వనపర్తి బ్యూరో అక్టోబర్13 (జనంసాక్షి):** వైద్య వృత్తి మానవాళికి గొప్ప వరంగా భావించి నిబద్దతతో సేవ చేయాలనీ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ మల్లికార్జున్ పిలుపునిచ్చారు.సోమవారం వనపర్తి ప్రభుత్వ వైద్య కళాశాలలో 2025-26(4వ) విద్యా సంవత్సరం నూతనవిద్యార్థులు, తల్లి దండ్రులకు నిర్వహించిన ధోరణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మల్లికార్జున్ హాజరయ్యారు.నూతన విద్యార్థులచే ప్రొఫెసర్లు మహర్షి చరక్ శపత్,తెల్ల గౌనుదారణ (ప్రతిజ్ఞ ) చేయించారు.కళాశాల నియమ నిబంధనలను విద్యార్థులు నడుచుకోవలసిన నడవడికను వివరిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిజ్ఞ సమాజానికి వైద్య వృత్తి పట్ల సమాజానికున్న ప్రగాఢ విశ్వాసానికిప్రతీకగా విద్యార్థులు గుర్తుంచుకోవాలన్నారు.కఠోర శ్రమ, పట్టుదలతో పాఠ్యాంశాలను అభ్యసిం చడం ద్వారా వైద్య వృత్తిలో ఎదురైయ్యే సవాళ్ల ఎదుర్కొగలుగుతారని సూచిం చారు. వైద్య విద్యలో రాణించేందుకు వైద్య కళాశాల ప్రొఫెసర్లు అన్నివిధాల సహకరించేందుకు సిద్ధంగా ఉంటారన్నారు. ఆదర్శ ప్రాయంగా ఉంటారని తెలిపారు.విద్యార్థులను నిజాయితీ,నిబద్ధత,మానవతా విలువలతో కూడిన డాక్టర్లుగా మలిచే బాధ్యత తమ పై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఈ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సునీత,ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఇంచార్జీ సూపరిండెంట్ డాక్టర్ రంగారావు,ప్రొఫెసర్లు హరికృష్ణ, సునీల్ కుమార్, డేవిడ్ ఆనంద్, రాజేశ్వరి, జ్యోతి, రమా క్రాంతి, అనిల్, రవికుమార్,డాక్టర్ కిరణ్ మై,ఏ.ఓ రఘుకుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం

**- పిర్యాదులు స్వీకరించిన ఎస్పీ డి.జానకి**



**మహబూబ్ నగర్ బ్యూరో 13 (జనంసాక్షి):** మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది పిర్యాదుదారుల తమ సమస్యలను ఎస్పీ ముందు వివరించారు. సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో నేరుగా మాట్లాడిన ఎస్పీ.. బాధితులకు చట్టపరమైన సహాయం అందించడమే కాకుండా, వారి సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ కావడమే మా ప్రధాన లక్ష్యమనీ, పోలీస్ స్టేషన్‌కి వచ్చే ప్రతి పిర్యాదుదారుని మర్యాదపూర్వకంగా ఆతిథ్యంతో స్వీకరించి, వారి సమస్యను సవివరంగా విని, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, పరిష్కార ప్రగతిని నిరంతరం సమీక్షిస్తూ, ప్రజలకు సమర్థవంతమైన సేవలందిం చడంలో కట్టుబడి ఉన్నామన్నారు. ప్రజలు నేరుగా తమ సమస్యలను ఈ కార్యక్రమం ద్వారా తెలియజేయడం వల్ల, వాటి పరిష్కార ప్రక్రియ వేగవంత మవుతోందని, ఎస్పీ పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదుపై వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకోవడం జరుగుతోందని, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా, పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యమని ఎస్పీ వెల్లడించారు.

# ప్రధానికి రైతుల కృతజ్ఞతలు



## సంఘంగా ఏర్పడి లబ్ది పొందుదాం- ఉత్తమ రైతుకు ఘన సన్మానం

నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13(జనం సాక్షి):కేంద్ర ప్రభుత్వం పిఎం దన ధాన్య కృషి యోజన పథకం ప్రారంభించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం నారాయణపేట మండలం జాజా పూర్ రైతు వేదికలో రైతులు ప్రధాని నరేంద్రమోడీ కి కృతజ్ఞతలు తెలిపారు. జాజపురం రైతు వేదికలో వ్యవసాయ రైతులందరూ పాల్గొని కేంద్ర ప్రభుత్వము పీఎం ధనధాన్య కృషి యోజన పథకం ప్రారంభిస్తున్న సందర్భంగా ఆ పథకం ద్వారా లబ్ది పొందేందుకు అందరు రైతులు ఒక ఎఫ్ పి ఓ ప్రారంభించాలని జాజ పురం పరిసర గ్రామాల రైతులందరూ నిర్ణయించారు. ప్రయోజనం పొందా లంటే వ్యవసాయ అనుబంధంగా ప్రభుత్వం చేపట్టిన కేంద్ర పథకం పీఎం ధన ధాన్య కృషి యోజన పథకం కింద ఒక సహకార సంఘం గా ఏర్పడి మన వ్యవసాయ అభివృద్ధి కొరకు వ్యవసాయ భూములు సాగు కొరకు వ్యవసాయంలో కొత్త కొత్త వంగడాలు సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించడానికి వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు నెలకొల్పడానికి వ్యవసాయంలో పనిముట్లు యంత్ర పరికరాలు ప్రభుత్వ రాయితీ ద్వారా పొందు పొందటానికి అవకాశం ఉంటుందని అన్నారు. అందులో భాగంగా వెనకబ డిన నారాయణ పేట జిల్లాను దేశంలో ఈ పథకానికి అర్హులుగా ఎన్నుకోవడం జరిగినదనీపేర్కొన్నారు. ఈఅవకాశం సద్వినియోగం చేసుకోవడానికి చాలా అనుకూలంగా ఉన్నది అని తెలియపరుస్తూ సమావేశంలో లక్ష్మీకాంత్ మాట్లాడుతూ సభ్యులుగా సంఘంలో చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ 2000 రూపా యల ద్వారా సభ్యత్వం పొందాలి ప్రతినెల వంద రూపాయలు తో సంఘం నడుపుకోవటానికి పొదుపు చేయాలనీ సూచించారు.ప్రభుత్వ ఆదేశానుసారము సంఘం నడిపినట్లు ప్రభుత్వంతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలనీ అన్నారు.ఈ ప్రాంతంలో రైతుల భవిష్యత్తు మార్చుడా నికి కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్న సందర్భంగా పార్ల మెంట్ సభ్యురాలు డీకే అరు ణమ్మ పిలుపు మేరకు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు ఈ ప్రాంతంలో సంఘం ఏర్పాటు చేసుకోవాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నది.

**ఉత్తమ రైతుకు ఘన సన్మానం**

పి ఎం ద ధాన్య కృషి యోజన పథకం ప్రారంభోత్సవానికి వెళ్లి వచ్చిన మక్తల్ నియోజక వర్గం గొల్లపల్లి గ్రామ రైతు కురుమయ్య రైతులు ఘనంగా సన్మానించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న సందర్భంగా ఆయనకు వ్యవసాయ శాఖ నుండి ఢిల్లీ లో జరిగే పీఎం ధనధాన్య కృషి యోజన పథకానికి ఆహ్వానం అందిన సందర్భంగా ప్రభు త్వం విమానంలో పంపించిందని కార్యక్రమంలో మక్తల్ ఊట్కూర్ నారాయణ పేట దామరగిద్ద మండలాల రైతులు పాల్గొన్నారు.

## న్యాయంగా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి



మగబూబ్ నగర్ బ్యూరో 13(జనం సాక్షి )మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని టి ఎఫ్ టి యు కార్యాలయంలో తెలంగాణ స్కూల్ స్వీపర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గట్టన్న ముదిరాజ్ అధ్యక్షతన బీసీ రిజర్వేషన్ ఉద్యమానికి మద్దతుగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు ఎదురవుతున్న చట్టపరమైన, న్యాయపరమైన అన్ని అడ్డంకులను తొలగించడం కొరకు పార్టీలక తీతంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాలకు అనుకూలంగా ప్రవర్తించడం సిగ్గుచేటని, బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయాలలో తీవ్రమైన అన్యాయం జరిగిందని అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా కుల గణన చేయడం కొరకు పార్టీలు ఎందుకు జంకు తున్నాయని, అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నాయకులు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ల కొరకు కేంద్ర ప్రభుత్వము ఎందుకు ప్రయత్నం చేయడం లేదని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లు అనేది బీసీల సమస్య మాత్రమే కాదని, ఇది మొత్తం సామాజిక సమస్య అన్నారు. బీసీ రిజర్వేషన్ ఉద్యమానికి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ ఉద్యమానికి సంఘీభావంగా పెద్ద ఎత్తున మహబూబ్ నగర్ లో సభ నిర్వహిస్థామని వెల్లడించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సామాజిక వేత్త హనీఫ్ అహ్మద్, టి ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఖలీల్, దళిత సామాజిక వేత్త యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రంగం అధ్యక్షులుగా కానుకుంట నాగేశ్వరరావు

తూప్రాన్. అక్టోబర్ 13( జనం సాక్షి ): తూప్రాన్ మున్సిపాలిటీ 11వ వార్డు పడాలపల్లిలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగ ఎన్నుకున్నట్లు మాజీ సర్పంచ్ బొంది వెంకట్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులుగా కానుకుంట నాగేశ్వరరావు అనుకున్నట్లు తెలిపారు కార్యవర్గాన్ని అంబేద్కర్ సంఘం సభ్యులు, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ వెంకట గౌడ్ ను ఘనంగా సన్మానించారు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కానుకుంట నాగేశ్వరరావు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి, అంబేద్కర్, జ్యోతిరావు పూలే, కాన్షిరామ్ ఆశయాల కొరకు నిరంతరం కృషి చేస్తానన్నారు.



## మహిళలుకు ఉచిత శిక్షణ

**ఈనెల 22 వరకు సత్యసాయి ఉచిత టైలరింగ్, మగ్గం వర్క్, జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణకు మహిళలు దరఖాస్తు చేసుకోవలెను**

**సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్, శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య**



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 13 (జనంసాక్షి):**

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలు 2025 సందర్భంగా నాగర్ కర్నూల్ శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ మరియు సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో మహిళలకు 45 రోజుల పాటు ఉచితంగా లేడీస్ టైలరింగ్, జ్యూట్ బ్యాగుల తయారీ మరియు మగ్గం వర్క్స్, జ్యూట్ బ్యాగుల తయారీ లపై వేరువేరుగా ప్రత్యేకంగా నాగర్ కర్నూల్ సత్యసాయి మందిరంలో ఈనెల 23 నుండి శిక్షణ ఇవ్వనున్నట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్, శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్యలు తెలిపారు. మహిళలు దరఖాస్తు చేసుకునేవారు కనీసం చదవడం, వ్రాయడం వచ్చి ఉండాలని అన్నారు. శిక్షణ మహిళా శిక్షకురాలుచే ప్రత్యేకంగా నాగర్ కర్నూల్ సత్యసాయి మందిరం ఆవరణలో శిక్షణా తరగతులు లేడీస్ వస్త్రాల తయారీ (టైలరింగ్), జ్యూట్ బ్యాగుల తయారీ కుట్టుట నేర్పుట, మరియు మగ్గం వర్క్, జ్యూట్ బ్యాగుల తయారీ కుట్టుట నేర్పుటలలో వేరువేరుగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.శిక్షణ సమయంలో భోజన, నివాస వసతి సత్యసాయి మందిరంలో కల్పించనున్నట్లు తెలిపారు. శిక్షణ పొందుటకు మహిళలు ఈనెల 22 బుధవారం వరకు ఒక ఫోటో, ఆధార్ కార్డు జిరాక్స్, వ్యక్తిగత సెల్ నెంబర్ తో పాటు దరఖాస్తులు నాగర్ కర్నూల్ సత్యసాయి మందిరంలో అందజేయాలని సూచించారు. శిక్షణ తరగతులు ఈనెల 23 గురువారం నుండి ప్రారంభమగునని తెలిపారు. నాగర్ కర్నూల్ శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ మరియు సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో మహిళలకు 45 రోజుల పాటు ఉచితంగా లేడీస్ టైలరింగ్,జ్యూట్ బ్యాగుల తయారీ మరియు మగ్గం వర్క్స్, జ్యూట్ బ్యాగుల తయారీ లపై వేరువేరుగా ప్రత్యేకంగా నాగర్ కర్నూల్ సత్యసాయి మందిరంలో ఈనెల 23 నుండి శిక్షణ ఇవ్వనున్నట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్, శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్యలు తెలిపారు.మహిళలు దరఖాస్తు చేసుకునేవారు కనీసం చదవడం, వ్రాయడం వచ్చి ఉండాలని అన్నారు. శిక్షణ మహిళా శిక్షకురాలుచే ప్రత్యేకంగా నాగర్ కర్నూల్ సత్యసాయి మందిరం ఆవరణలో శిక్షణా తరగతులు లేడీస్ వస్త్రాల తయారీ (టైలరింగ్), జ్యూట్ బ్యాగుల తయారీ కుట్టుట నేర్పుట, మరియు మగ్గం వర్క్, జ్యూట్ బ్యాగుల తయారీ కుట్టుట నేర్పుటలలో వేరువేరుగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.శిక్షణ సమయంలో భోజన, నివాస వసతి సత్యసాయి మందిరంలో కల్పించనున్నట్లు తెలిపారు. శిక్షణ పొందుటకు మహిళలు ఈనెల 22 బుధవారం వరకు ఒక ఫోటో, ఆధార్ కార్డు జిరాక్స్ , వ్యక్తిగత సెల్ నెంబర్ తో పాటు దరఖాస్తులు నాగర్ కర్నూల్ సత్యసాయి మందిరంలో అందజేయాలని సూచించారు.శిక్షణ తరగతులు ఈనెల 23 గురువారం నుండి ప్రారంభమగునని తెలిపారు. మరిన్ని వివరాలకు రంగారావు గారిని సాయి మందిరంలో నేరుగా లేదా సెల్ 6281412245 లేదా 9441303182 లలో సంప్రదించాలన్నారు.

## ఇది అపూర్వ కలయిక....



కృష్ణ అక్టోబర్ 13 (జనం సాక్షి): మండలం కున్సి ప్రభుత్వ పాఠశాలలో 2001 నుంచి 2013 సంవత్సరం వరకు 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఏక కాలంలో ఎక్కడ లేని విధంగా ఆదివారం జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఒకేరోజు 13 బ్యాచ్ ల కున్సి, అలంపల్లి, కొత్తపల్లి, చేగుంట, ఇందుపూర్ గ్రామాల ఎస్ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.దీంతో కున్సి ఉన్నత పాఠశాల పులకించి పోయింది. అందరూ ఒకే వేదికపై వచ్చి గత స్మృతులను నెమర వేసుకున్నారు. ఉద్యోగ, వ్యాపారిత్యా, ఎక్కడెక్కడో స్థిరపడిన వాళ్ళు దశాబ్దల తర్వాత కలవడంతో వారిని ఒక్కరు అలింగనం చేసుకుని తన్మయత్వంలో మునిగి తేలారు. ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకుని చిన్ననాటి, జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం తాము ఏం చేస్తున్నామో పరిచయం చేసుకుని తమ అభివృద్ధికి పాటుపడ్డ ఉపాధ్యాయుల కృషిని గుర్తు చేసుకున్నారు. అనంతరం నాడు తమకు విద్యాబుద్ధులు బోధించిన ఉపాధ్యాయులను ఆత్మీయ సమ్మేళనంకు ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

## కాస్త చూడండి సారు..




మానవపాడు,అక్టోబర్ 13 (జనం సాక్షి ) : తమ గ్రామానికి వెళ్లే దారి పాతికేళ్ల క్రితం శిథిలమవగా నేటికీ తట్టెడు మట్టి వేయలేదని జిల్లా కలెక్టర్ ముందు సోమవారం మొర పెట్టుకున్నారు. మానవపాడు మండల పరిధిలో చెన్నిపాడుకు చెందిన యువకులు బిజీ లక్ష్మీనారాయణ, జి కురుమన్న, జి వెంకటేశ్వర్లు, జి భాస్కర్, సి వీరేష్, మానవపాడు మురళీకృష్ణ,సోమవారం కలెక్టర్ తో సమావేశమయ్యారు. చిన్న పోతులపాడు, పెద్దపోతులపాడు, చెన్నిపాడు, గ్రామాల మీదుగా మానవపాడు మండల కేంద్రానికి చేరుకుని ఆర్ అండ్ బి రోడ్డు పరిస్థితి దయనీయంగా మారిందని తెలిపారు. మా గ్రామాలకు ఎన్నికల ముందు వచ్చి వాగ్దానం ఇచ్చే నాయకులే తప్ప ఆ తర్వాత పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. రెండేళ్లుగా ఆర్టీసీ బస్సు రాక మా గ్రామానికి పదవ తరగతి నిమిత్తం వచ్చే పెద్ద,చిన్న పెద్దపోతుల పాడు గ్రామ విద్యార్థులు మరియు మా గ్రామం నుండి ఇంటర్ కు మానవ-పాడు కి వెళ్లే విద్యార్థులు ఖాళీ నడకనే వెళ్లి వస్తున్నారని తెలిపారు. గ్రామంలో అత్యవసర పరిస్థితులు ఏర్పడితే కనీసం అంబులెన్స్ వచ్చేందుకు కూడా ఇబ్బందిగా మారిందని వాపోయారు. ఇప్పటికే మండల అధికారులకు ఆర్ అండ్ బి అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్న పట్టించుకోలేద న్నారు. జిల్లా కలెక్టర్ బి యం సంతోష్ కుమార్ చలించిపోయారు అని వారు తెలిపారు. ఈ సందర్భంగా వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి నిధులు విడుదల అయ్యేలా చూస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చినట్లు వారు విలేకరులకు చెప్పారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి ... పలువురి నివాళి



ఉర్కొండ అక్టోబర్ 13, ( జనం సాక్షి ) : మండల కేంద్రానికి చెందిన బిజెపి మండల నాయకులు గడ్డం మహేందర్ గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో పలువురు నాయకులు మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బిజెపి మండల శాఖ తరపున పదివేల రూపాయలు అందజేశారు. సందర్భంగా మాట్లాడుతూ బిజెపి పార్టీకి నికార్సైన నాయకుడిని కోల్పోయిందని కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అందరినీ కలుపుగోలుగా ఉండే వ్యక్తి మరణించడంతో గ్రామంలో విషాద ఛాయలు అనుకుంటున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల మండల నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# 16 నుండి ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాలు



పటాన్చెరు అక్టోబర్13(జనంసాక్షి)రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు వేదికగా పటాన్చెరు నియోజక వర్గాన్ని తీర్చిదిద్దుతున్నామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం వేదికగా ఈనెల 16 నుండి 18 తేదీ వరకు జరగనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్, కబడ్డీ రాష్ట్ర స్థాయి పోటీల ఏర్పాట్లను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా టీం అండర్ 14, అండర్ 17 కబడ్డీ బాలుర బాలికల ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలకు ఆతిథ్యం అందిస్తున్నామని తెలిపారు. 33 జిల్లాల నుండి 400 మంది క్రీడాకారులు, 60 మంది కోచులు, 160 మంది వ్యాయామ ఉపాధ్యాయులు ఈ క్రీడోత్సవాలలో పాల్గొనబోతున్నారని తెలిపారు. మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా వాలీబాల్ కబడ్డీ అంశాలలో ఈ పోటీలు జరగనున్నాయని తెలిపారు. 40 లక్షల రూపాయలు సొంత నిధులతో క్రీడోత్సవాల నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. క్రీడాకారులతోపాటు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్, సిఐ వినాయక రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, గౌసుద్దిన్, ఎల్లయ్య, ప్రమోద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనపూర్ ప్రాజెక్టు వద్ద చేపల వేటకు వెళ్లి యువకుడు గల్లంతు



జనం సాక్షి /కొల్చారం : ఘనపూర్ ఆనకట్ట దిగువ భాగంలో మంజీరా నదిలో చేపల వేటకు వెళ్లి నదిలో పడి యువకుడు గల్లంతైన సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది. కొల్చారం పోలీసులు ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని అప్పాజీపల్లి గ్రామానికి చెందిన బుడ్డెన్నోళ్ల సురేష్ (23) సోమవారం సాయంత్రం మంజీరా ప్రవాహం తగ్గడంతో ఆనకట్ట దిగువ భాగంలోని నది పాయలో చేపలు పట్టడానికి వెళ్ళాడు. అదుపుతప్పి నది లో పడి గల్లంతయ్యాడు. వెంటనే సమాచారాన్ని స్థానిక జాలర్లు కొల్చారం పోలీసులకు అందించడంతో కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మొయినుద్దీన్ సంఘటన స్థలానికి చేరుకొని ఎన్డిఆర్ఎఫ్ బృందాలను పిలిపించి యువకుని ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## జర్నలిస్టును బెదిరించిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి



నాగర్ కర్నూల్, అక్టోబర్ 13(జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న, వి గోల్డ్ జిమ్ సెంటర్లో శిక్షణ పొందుతున్న వ్యక్తిని కొంతమంది వ్యక్తులు అకారణంగా మూకుమ్మడి దాడి చేసిన ఘటనపై విజయక్రాంతి ప్రతినిధి బొడ్డుపల్లి మల్లేష్ వార్త కథనాన్ని ప్రచురించి దాడి ఘటన వెలుగులోకి తీసుకురావడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో దాడి ఘటనపై వార్తా కథనాన్ని రాసిండని సదరు విజయక్రాంతి ప్రతినిధి ఇంటి వద్దకెళ్ళి బెదిరింపులకు పాల్పడిన మారి కార్తీక్ గౌడ్ అనే వ్యక్తితో పాటు అతని అనుచరులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టేట్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) జిల్లా అధ్యక్షులు పి. విజయ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో డి.ఎస్.పి బుర్రి శ్రీనివాసులుని జర్నలిస్టు సంఘం నేతలతో కలిసి బెదిరింపులకు పాల్పడిన నిందితులపై కఠినంగా వ్యవహరించాలని కోరారు. అవినీతి అక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంతో పాటు, సంఘ విద్రోహ శక్తులపై నిత్యం వార్త కథనాలను రాసే జర్నలిస్టులపై ఇలాంటి ఆకతాయిలు బెదిరింపులకు పాల్పడితే శిక్షించాలని కోరారు. గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను నిలువరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో తాలూకా ఉపాధ్యక్షులు రాంప్రకాష్, జర్నలిస్టు సంఘం నాయకులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## లోక కళ్యాణం కోసం అర్చకుల ప్రత్యేక పూజలు



సంగారెడ్డి, ( జనం సాక్షి) : లోక కళ్యాణం కోసం అర్చ కులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. సోమవారం ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని తెలం గాణ వీరశైవ జంగమ అర్చక పురోహిత సంక్షేమ సంఘం సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సదాశివపేట మండలం ఆరూర్ గ్రామ శివారులో కొలువైన శ్రీ లక్ష్మి, కాలభైరవ, కుబేర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు మడుపతి సంతోష్ స్వామి ఆధ్వర్యంలో సృష్టి స్థితిలయ తిరోధాన కారకుడు అయినటువంటి పరమేశ్వరునికి అత్యంత ప్రీతికరమైన నక్షత్రం ఆరుద్ర నక్షత్రం ఉన్నందున ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు లోక కళ్యాణార్థం, దేశం సుభిక్షంగా ఉండడానికి పాడిపంటలు సమృద్ధిగా పండడానికి మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం నిర్వహించరు.ఈ కార్యక్రమానికి శ్రీ శ్రీ 108 వీరేశ్వర శివాచార్యా మహాస్వామి ధనసిరి అప్పగారు పాల్గొని భక్తులకు ఉపన్యాసం చేశారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యనిర్వహా కులు, గౌతమ్ స్వామి,అయ్యప్పస్వామి,ఆడివయ్య స్వామి,రాష్ట్ర అధ్యక్షుడు వీర య్య స్వామి, నరేష్ స్వామి,నగేష్ స్వామి,బసవలింగం స్వామి పాల్గొన్నారు.

### వరి పంటపై దోమపోటు రాకుండ

## తగు చర్యలు చేపట్టాలి : ఏవో



చిలప్ చేడ్,13అక్టోబర్ జనంసాక్షి : మండల కేంద్రమైన చిలప్ చేడ్ గ్రామంలో సోమవారం నాడు ఏఓ రాజశేఖర్ వివిధ రైతుల వరి పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట పొలాల సందర్శనలో భాగంగా వరి పంటలో దోమపోటు సుడిదోమ, కంకి నల్లి మెడ విరుపు తెగులు గమనించడం జరిగింది రైతులు సుడిదోమను గమనించిన వెంటనే పొలంలో నీటిని తగ్గించాలి. తీవ్రత ఎక్కువగా ఉన్నట్లయితే ట్రైఫ్లూమెజోపైరం లేదా ఇమిడాక్లోప్రిడ్ 40% ంఇతిప్రోల్ 40%%ఔ+% - 0.25 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. వరిలో కంకినల్లి నివారణకు స్పైరో మెసిఫేన్ 1మీ. లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. అలాగే వరిలో మెడవిరుపు తెగులు గమనించినట్లైతే నివారణకు ట్రైసైక్లోజోల్ 0.6 గ్రా. లేదా ఐసోప్రోథాయోలేన్ మీ. లీ. లేదా కాసుగామైసిన్ 2.5 మీ.లీ.లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఇందులో ఏ ఈ ఓ అనిత, కృష్ణవేణి మరియు రైతులు రాంరెడ్డి,రాజు, అశోక్ , సంగయ్య తదితరులు పాల్గొన్నారు

## గ్రంథాలయ సమస్యలను పరిష్కరిస్తాం

**- లింగమూర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, సిద్ధిపేట**

నంగునూరు, అక్టోబర్ 13 (జనం సాక్షి ) గ్రంథాలయ సమస్యలను పరిష్కరించి, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా గ్రంథాలను అందించడానికి కృషి చేస్తానని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి హామీ ఇచ్చారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో వివిధ రిజిస్టర్లను పరిశీలించారు. ప్రతిరోజు ఎంతమంది పాఠకులు గ్రంథాలయానికి వస్తున్నారని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగులు, యువకులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నందున పోటీ పరీక్షలకు అనుగుణంగా గ్రంథాలను అందివ్వాలని పీ సీ పీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి గ్రంథాలయ సంస్థ చైర్మన్ విజ్ఞప్తి చేశారు. గ్రంథాలయానికి విద్యుత్ సౌకర్యంతో పాటు, ప్రహరీ గోడను నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. గ్రంథాలయంలో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. లైబ్రేరియన్ ఉమాపతి, గ్రంథాలయ సిబ్బంది సుధాకర్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## వ్యక్తి అదృశ్యం

చిలప్ చేడ్,13అక్టోబర్ జనంసాక్షి :- వ్యక్తి అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగుల్లోకి వచ్చింది మండలంలోని చండూరు గ్రామానికి చెందిన దూదేకుల యూసుఫ్ వః 30 సం.లు గల వ్యక్తి ఈనెల 4వ తేదీ నుండి కనిపించడం లేదని దూదేకుల యూసుఫ్ భార్య రిజ్వానా బాధితురాలు రిజ్వాన తెలిపిన వివరాల ప్రకారం వారికి గత 19 సంవత్సరాల క్రితం పెళ్లయి ఈషా ఆరు సంవత్సరాలు 4సం. రాల 6నెలలు గల ఇద్దరు కూతుర్లు ఉన్నారని తన భర్త యూసుఫ్ గత కొంతకాలం నుండి మద్యానికి బానిసై సంసార విషయంలో గొడవలు జరుగుతున్నాయని ఇదే క్రమంలో ఈ నెల మూడవ తేదీన మద్యం తాగి ఇంటికి రాగా తనతో మద్యం ఎందుకు తాగాలని గొడవ పడడం జరిగింది మరుసటి రోజు 4వ తేదీ రోజు నుండి నా భర్త కనిపించలేదు. చుట్టుపక్కల తెలిసిన వారి దగ్గర, బంవుల దగ్గర ఎక్కడా వెతికినా నా భర్త ఆచూకీ లభించలేదు. నా భర్త కనీపించక వెతకడం వలన ఆలస్యంగా పోలీస్ స్టేషన్ కి రావడం జరిగిందని.నాభర్త యూసుఫ్ ను వెతికి పెట్టవలెనన్ని పోలీసులకు ఫిర్యాదు చేశారు. నా భర్త యూసుఫ్ బూడిద రంగు షర్ట్, తెలుపు రంగు ప్యాంట్ దరించారని చూడటానికి ఛామన్ చాయ రంగు ఉండి, 5.ఫిట్ల ఎత్తు కలిగి ఉంటాడని పోలీసులకు ఫిర్యాదు చేయగా స్థానిక ఎస్సై నర్సింలు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు

## విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్

నంగునూరు, అక్టోబర్ 13 (జనం సాక్షి ) : సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ జిల్లెల్ల గడ్డ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మృతి చెందిన నంగునూరు మండల కేంద్రానికి చెందిన విద్యార్థి సనాదుల వివేక్ కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, గ్రంథాలయ సంస్థ సిద్ధిపేట జిల్లా చైర్మన్ లింగమూర్తి సోమవారం నంగునూరులో పరామర్శించారు. విద్యార్థి తండ్రి సత్యనారాయణను ఓదార్చారు. గురుకుల పాఠశాలలో వివేక్ అనుమానాస్పదంగా మరణించారని, ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని వివేక్ కుటుంబ సభ్యులు కోరారు. వివేక్ మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, గ్రంథాలయ సంస్థ సిద్ధిపేట జిల్లా ఛైర్మన్ లింగమూర్తి వివేక్ మృతిపై విచారణ చేపట్టి న్యాయం జరిగేవిధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ముగిసిన ఇర్ఫాని దర్గా 23వ ఉర్సు ఉత్సవాలు

సంగారెడ్డి టౌన్ అక్టోబర్ 13 (జనం సాక్షి) సంగారెడ్డి పట్టణ శివారులోని హజ్రత్ మౌలానా అల్ హజ్ హబీబ్ అహ్మద్ బిన్ ఒమర్ అల్ మారూఫ్ హబీబ్ ఇర్ఫాన్ అలీ షా బంద నవాజి (ఇర్ఫాని దర్గా) 23వ ఉర్సు ఉత్సవాలలో టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. భక్తులతో పాటు సంగారెడ్డి నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నానని జగ్గారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఉర్సు ఉత్సవాలలో ఏర్పాటు చేసిన ఖవ్వాలి కార్యక్రమంలో భక్తులు కాంగ్రెస్ నాయకులతో కలిసి జగ్గారెడ్డి పాల్గొన్నారు.. రెండు రోజుల పాటు జరిగిన ఉర్సు ఉత్సవాలకు సహకరించిన ప్రతీ ఒక్కరికి పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. ప్రతి ఏడాది రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారని అన్నారు,. ఉర్సు ఉత్సవాలలో వివిధ దర్గాల పీఠాధిపతులతో పాటు ఇతర రాష్ట్రాల భక్తులు



కూడా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేసారని ఇర్ఫానీ దర్గా పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ అన్నారు.. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హఫీజ్ షేక్ షఫీ, కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ మరియు అహ్మద్ బిన్ ఉమర్ ఇర్ఫానీ, నోమాన్ బిన్ ఉమర్ ఇర్ఫానీ, ఆర్గనైజింగ్ ఇంచార్జ్ దర్గా కమిటీ షేక్ షకీల్ అహ్మద్ ఇర్ఫానీ, షబ్బీర్ అహ్మద్ హష్మీ, సయీద్ బిన్ సాలెహ్, మహమ్మద్ బిన్ యహియ ఇర్ఫానీ, సలీమ్ ఖాన్,మీర్ అసద్ అలీ ఇర్ఫానీ, అతర్ గౌస్వి తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాముని గోపాలస్వామి

చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 13 : హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాముని గోపాలస్వామి డిమాండ్ చేశారు. మండల సిఐటియు హమాలి కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం రేపాక కుమార్ అధ్యక్షతన స్థానిక వైశ్య భవనంలో జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కాముని గోపాలస్వామి హాజరై మాట్లాడుతూ.. నేడు దేశ సంపదను సృష్టించడంలో ను, ప్రజల అన్ని అవసరాలకు సంబంధించిన వస్తువులను ఎగుమతి, దిగుమతి చేసే పనుల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్న హమాలీ కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రభుత్వ గుర్తింపు లేక ప్రభుత్వం వీరిని నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని అన్నారు. ప్రభుత్వ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పని చేస్తున్న హమాలీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని లారీ ఓనర్స్ యాజమాన్యం ద్వారా వీరికి లోడు చేసి తాడు కట్టడానికి ఇచ్చే వేతనం పెంచాలని ప్రభుత్వం హమాలీ కార్మికులకు గుర్తింపు కార్డులు, ఇన్సూరెన్స్, పని భద్రత, కనీస వేతనాలు, ప్రమాద బీమా,వయసు యాభైఐదు సంవత్సరాలు పైబడిన వారికి ప్రత్యేక పెన్షన్ లాంటి అనేక సౌకర్యాలను కల్పించి హమాలీ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం చేర్యాల లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులను




వారి కార్యాలయానికి వెళ్ళి కలిసి బస్తాలు, తాడు మామూళ్లు పెంచాలని, మెమోరండం సమర్పించడం జరిగింది. రాబోయే రోజుల్లో హమాలీ కార్మికులు ఐక్యతతో సంఘటితమై తమ సమస్యల పరిష్కారానికి సిఐటియు నిర్వహించే పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అముదాల మల్లారెడ్డి,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శెట్టిపల్లి సత్తిరెడ్డి,రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో, ప్రజా సంఘాల నాయకులు బండకింది అరుణ్,సిఐటియు హమాలీ కార్మిక సంఘం మండల నాయకులు డప్పు కిషన్,ఎలుగు రవి,పిట్టల యాదయ్య,వివిధ గ్రామాల హమాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అల్లం నవాజ్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

### ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

సంగారెడ్డి, అక్టోబర్ 13( జనం సాక్షి) బిఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు, తాటిపల్లి మాజీ సర్పంచ్ అల్లం నవాజ్ రెడ్డి ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. సోమవారం అల్లం నవాజ్ రెడ్డి ప్రథమ వర్ధంతి సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని తాటిపల్లి గ్రామంలో కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి కాంతి కిరణ్, బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి, సర్పంచిగా తాటిపల్లి గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అల్లం నవాజ్ రెడ్డి కుమారుడు పవన్ రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, మండల ప్రధాన కార్యదర్శి మంతూర్ శశి కుమార్, నాయకులు శివ శంకర్ , పరశురామ్ గౌడ్, విటల్, భాస్కర్, బండారి పాండు, రామకృష్ణ తో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మధ్యాహ్నంలో మెనూ పాటించాలి

### విధుల్లో నిర్లక్ష్యం పట్ల హెచ్. ఎం.పై ఆగ్రహం

నంగునూరు, జనం సాక్షి : మధ్యాహ్న భోజనంలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తప్పవని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి హెచ్చరించారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం బద్దిపడ



గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె హైమావతి సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. పప్పు, బెండ కాయ సాంబారు, గుడ్డు మాత్రమే వండారని కామన్ డైట్ మెనూలో భాగంగా ఇంకో కూర వండలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే మధ్యాహ్న భోజన ఉద్దేశం అని తెలిపారు. వంట సరుకులు, చేసిన కూర పర్యవేక్షణ లేకపోవడం పట్ల ప్రధానోపాధ్యా యురాలు పద్మపై ఆగ్రహించారు. భవనం పైనుండి నీరు కారుతున్నా పట్టించుకోవట్లేదని మండి పడ్డారు. భోజనం రుచికరంగా పెడుతున్నారా అని విద్యార్థులను ప్రశ్నిం చారు. విద్యార్థులకు వడ్డించే ప్రక్రియను పరిశీలించారు. అన్నం సాంబారు సరిపడినంత పెట్టుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు స్వయంగా వడ్డించారు. ఆహారం సరిపడినంత తినాలని పారవే యకూడదని విద్యార్థులకు తెలిపారు. నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వాడాలని కూరల్లో రుచి మెరుగుపరచాలని వంట సిబ్బందిని హెచ్చరించారు. విధులు సక్రమంగా నిర్వహించాలని లేనిచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

### – సిపిఎం నాయకులు నాయిని నరసింహారెడ్డి

**అమీన్పూర్, అక్టోబర్ 13 (జనం సాక్షి)**

అమీన్పూర్ మండలం సుల్తాన్పూర్ గ్రామంలోని ప్రభుత్వ భూము లను పరిరక్షించి, ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై కేసులు నమోదు చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పట్టాదారులతో కలిసి తాసిల్దార్ వెంకటేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములను రాజకీయ నాయకులు అండదండలతో ఆక్రమించి వెంచర్లు చేసి అమ్ముకుంటే చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు పట్టా సర్టిఫికెట్లు ఉన్న పేదలు ఇల్లు నిర్మిస్తే కేసులు పెడుతున్నారని విమర్శించారు. సుల్తాన్పూర్ గ్రామంలోని 381 సర్వే నెంబర్ లో గత పాలకులు ఇల్లు లేని పేదలకు 100 గజాల స్థలంఇచ్చారని గుర్తు చేశారు. అస్థలంలో అనేక సంవత్సరాలుగా గుడిసెలు, రేకులు వేసుకొని ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా అట్టి రేకుల ఇళ్లను కూల్చివేసి పేదలపై కేసులు పెట్టారన్నారు. కానీ అదే సర్వే నెంబర్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొంతమంది పెద్దలు కబ్జాలు చేసి దర్జాగా నిర్మాణాలు చేస్తుంటే అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూములను కాపాడాలనీ, కబ్జా దారులపై కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జిలాని, సుల్తాన్పూర్ గ్రామస్తులు యాదయ్య,ఆంజనేయులు, కిష్టయ్య, అరుణ, జ్యోతి, లక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ముస్త్యాల ఆదర్శ కళాశాలలో ఖాళీ టీచర్ పోస్టులకు దరఖాస్తు ఆహ్వానం



చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 13 : మండలంలోని ముస్త్యాల గ్రామంలోని పి.యం ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో పి జి టి, పొలిటికల్ సైన్స్ అధ్యాపకు పోస్టులు ఖాళీగా ఉన్నందున గంటల ప్రాతిపాదికన (గంటల ప్రకారం) నియమాకం జరుపబడుతుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు బీఈడీ,టెట్ అర్హత కలిగిన వారు ఒరిజినల్ సర్టిఫికేట్స్ తో ఈ నెల 15వ తేది బుధవారం లోగా ముస్త్యాల గ్రామ ఆదర్శ పాఠశాల కార్యాలయాన్ని సంప్రదించాలని ప్రిన్సిపాల్ జే.భిక్షం తెలిపారు. వివరాల కోసం 9030474720 9542155425 సంప్రదించాలని కోరారు.

## చెట్టుకు ఉరి వేసుకుని ఓ యువకుడు మృతి.



చిన్నశంకరంపేట అక్టోబర్ 13(జనం సాక్షి) ఇంట్లో నుండి ఆదివారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో వెళ్లిన వ్యక్తి సోమవారం ఉదయం ఓ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య కు పాల్పడిన సంఘటన గజగట్లపల్లి లో చోటు చేసుకుంది. పోలీస్ ల కతనం ప్రకారం వివ రాలు ఇలా ఉన్నాయి ఇదే గ్రామానికి చెందిన రెడ్డిదుర్గా ప్రసాద్( 25) కూలి పనులు చేసుకుని బతుకు తున్నాడు. ఆదివారం మధ్యా హ్నం 3 గంటలకు ఇంట్లో నుండి తన బైకుపై వెళ్లి రాత్రి 9 వరకు ఇంటికి రాకపోయేసరికి కుటుంబీకులు ఇరుగుపొరుగువారు వెతికారు. సోమవారం గ్రామంలోని చెత్త బండి చెత్తను పారబోయడానికి రిక్కల గుట్ట వద్దకు వెళ్లగా, అక్కడ బైకు కనబడింది. ఇట్టి విషయం గ్రామస్తులకు చెత్త బండి డ్రైవర్ సమాచారం అందించడంతో కుటుంబీకులు రి క్కల గుట్ట ప్రాంతంలో వెతుకుతుండగా, పొదల్లో ఓ జీడీ చెట్టుకు ఉరివేసుకొని మిగతాజీవిగా కనిపిం చాడని తెలిపారు. తండ్రి రెడ్డి యాదగిరి ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘట న స్థలానికి వెళ్లి శవాన్ని పోస్టుమార్టం నిర్వహించి మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి ఎస్ఐ. నారాయణ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.